# వృద్ధ తల్లికి అండగా జిల్లా ఎస్పీ

- వృద్ధురాలి ఫిర్యాదుపై వెంటనే విచారణకు ఆదేశం.
- ఆటో వద్దకే వెళ్లి భరోసా ఇచ్చిన ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు.



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్:** కుమారుడి వేధింపులకు గురవుతూ అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వృద్ధురాలికి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అండగా నిలిచారు. నడవలేని స్థితిలో ఉన్న ఆమె సోమవారం ఆటోలో జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి తన గోడును వినిపించింది. విషయం తెలుసుకున్న ఎస్పీ స్వయంగా ఆటో వద్దకు వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితి, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు.కారుణ్య నియామకం ద్వారా పెద్ద కుమారుడికి ఉద్యోగం వచ్చిన అనంతరం తనను నిర్లక్ష్యం చేస్తూ వేధింపులకు గురిచేస్తున్నాడని వృద్ధురాలు ఫిర్యాదు చేసింది. వెంటనే స్పందించిన ఎస్పీ మెదక్ టౌన్ సీఐ మహేష్‌ను పిలిపించి, ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను నిర్ధారించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వృద్ధుల పట్ల నిర్లక్ష్యం, వేధింపులను పోలీసులు ఏమాత్రం సహించబోరని స్పష్టం చేశారు. తల్లిదండ్రుల సంక్షేమాన్ని చూసుకోవడం ప్రతి సంతానం కనీస బాధ్యత అని పేర్కొన్నారు. వృద్ధులు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా జిల్లా పోలీసులను ఆశ్రయించాలని, వారికి చట్టపరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించిన మున్సిపల్ వైస్‌చైర్మన్ దొంతి.నరేష్ గౌడ్



**' న్యూస్, మెదక్ టౌన్ :-** ప్రత్యేక ఓటరు జాబితా (ఎస్ఐఆర్) సవరణ కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్‌చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ సోమవారం పరిశీలించారు. మెదక్ పట్టణంలోని 14,15 వార్డుల్లో కౌన్సిలర్ దొంతి లక్ష్మీ ముత్యం గౌడ్‌తో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ నియమించిన బీఎల్ఓలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించారు.భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఒక వ్యక్తికి ఒకే ఓటు అనే లక్ష్యంతో ఓటరు జాబితాలో పారదర్శకత తీసుకురావడమే ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు.అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా అన్యాయంగా తొలగించబడకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఓటర్లు



కూడా అవసరమైన వివరాలను సకాలంలో అందించి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సహకరించాలని కోరారు.

# యాదగిరిగుట్టకు బస్సులు పునరుద్ధరించాలి



**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ టౌన్:-** మెదక్ ఆర్టీసీ డిపో నుంచి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని మెదక్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మందుగుల గంగాధర్ డిమాండ్ చేశారు. గతంలో మెదక్ నుంచి యాదగిరిగుట్టకు రెండు బస్సులు నడవడంతో దర్శనానికి వెళ్లే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉండేదన్నారు.అయితే గత ఏడు సంవత్సరాలుగా ఆ సర్వీసులను నిలిపివేయడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెదక్ డిపో నుంచి యాదగిరిగుట్టకు బస్సు సర్వీసులను వెంటనే పునరుద్ధరించాలని ఆర్టీసీ డిపో మేనేజర్‌ను కోరారు. ఈ విషయంలో అధికారులు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఇంద్ర పార్క్ లో జరిగే మహాధర్నకు సదాశివపేట నుంచి తరలి వెళ్తున్న సి పి ఐ నాయకత్వం



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో ప్రతి పేద వాడికి ఇంటి స్థలం ప్రతి పూరి గుడిసే వేసుకున్న వారికి పట్టాలిస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పడం జరిగింది అలాగే కాంగ్రెస్ మేనిఫెస్టో ఉంది రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాలు అవుతున్నప్పటికీ గత ఎన్నికలు ఇచ్చిన హామీని నెరవేర్చలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం తాజాదన్ విమర్శించారు.. అధికార పార్టీ ఇచ్చిన హామీల అమలుకై ఈరోజు ఇంద్ర పార్క్ లో వామపక్ష పార్టీలతో మాహ ధర్నా కార్యక్రమాన్ని చేపడం జరిగింది ఈ మహ ధర్నా కార్యక్రమానికి కార్యకర్తలందరు భారీగా హాజరై ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు.తూ సదాశివపేటలో వేసుకున్న ప్రతి పూరి గుడిసెకు ఇళ్లపట్టాలు ఇవ్వాలిఅలాగే ఇల్లు జాగా ఉన్నవానికి ఇందిరమ్మ నిర్మాణ కింద ఆ లక్ష రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు వామపక్షాల ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమాన్ని చేపడం జరిగింది ఈ ధర్నాకు సదాశివపేట నుండి ఎంఏ రెహమాన్ ముస్తఫా వెంకట్ గౌడ్ జ్యోతి సాధకలి కళావతి తస్లీమ్ రాజమ్మ తదితరులు వెళ్లడం జరిగింది.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి వేడుకలు సందర్భంగా ఘన నివాళులు దేశ్ పాండే



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా లో బిజెపి కార్యాలయంలో నిర్వహించిన భారతీయ జనపార్టీసంఘ వ్యవస్థాపకులు, మహనీయ దేశభక్తుడు డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రావు దేశ్ పాండే ఈ కార్యక్రమం లో సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు, సీనియర్ నాయకులు రాములు సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు వాసు విజయ్ వివిధ మోర్చా ల అధ్యక్షులు ప్రవీణ్ మీనా గౌడ్ సుభాష్ జాదవ్పంటి ప్రభురాజేందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శంషాబాద్ రాజు రామకృష్ణ సీనియర్ నాయకులు నాగరాజుజోష్నా, ఇతర నాయకులు కార్యకర్తలు కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.

# ప్రతి ఓటును కాపాడుకోవడం ప్రతి కార్యకర్త బాధ్యత ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు లో ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు నమోదు అయ్యేలా బీఆర్ఎస్ బూత్ లెవల్ ఏజెంట్లు, కార్యకర్తలు అప్రమత్తంగా పనిచేయాలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. దీని విషయంలో అధికారులు చేతులు ఎత్తేశారు అని అన్నారు. జూలై 12న పటాన్చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో ఎస్ఐఆర్, బీఆర్ఎస్ డిజిటల్ మెంబర్‌షిప్‌పై నిర్వహించే అవగాహన సదస్సుకు పార్టీ నాయకులు, కార్యకర్తలుబీఎల్ఏలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లుమున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మం డీ ఆర్ ఫౌండేషన్ సభ్యులుమరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నాగారం లో ఎస్ఐఆర్ ప్రక్రియ లో మాజీ చైర్మన్ చంద్రారెడ్డి..-పాల్గొన్నా మామిడి జంగారెడ్డి..





**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ లో నాగారం డివిజన్ 5మధురానగర్ కాలనీ లో (ఎస్ఐఆర్ )పైన అవగాహన ఏర్పాట చేశారు. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ బీజేపీ నాయకులు,చంద్ర రెడ్డి మరియు నాగారం డివిజన్ బీజేపీ కార్యదర్శి మామిడి జంగారెడ్డి, రాజు పాల్గొన్నారు. చంద్రా రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ (ఎస్ఐఆర్) వివరాలు తెలుపాలని అదేవిధంగా వారి భూములు సొంత స్థలాలు ఎక్కడ ఉన్నా కూడా వారు ప్రస్తుతం ఎక్కడ నివాసం ఉంటున్నారో అక్కడే ఓటు హక్కు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరడం జరిగింది.

# ప్రతి ఓటును కాపాడుకోవడం ప్రతి కార్యకర్త బాధ్యత ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు లో ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు నమోదు అయ్యేలా బీఆర్ఎస్ బూత్ లెవల్ ఏజెంట్లు, కార్యకర్తలు అప్రమత్తంగా పనిచేయాలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. దీని విషయంలో అధికారులు చేతులు ఎత్తేశారు అని అన్నారు. జూలై 12న పటాన్చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో ఎస్ఐఆర్, బీఆర్ఎస్ డిజిటల్ మెంబర్‌షిప్‌పై నిర్వహించే అవగాహన సదస్సుకు పార్టీ నాయకులు, కార్యకర్తలుబీఎల్ఏలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లుమున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మం డీ ఆర్ ఫౌండేషన్ సభ్యులుమరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలుపెద్ద



ఎత్తున పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్ రాధికా గుప్తా ని కాలనీ సమస్యల పై కలిసినా జీవన్ రెడ్డి



**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగేటి పర్వత్ రెడ్డి , కౌకుట్ల జీవన్ రెడ్డి జోనల్ కమిషనర్ రాధికా గుప్తా ని మర్యాదపూర్వకంగా కలిసి, గోధుమకుంటలోని శివసాయి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేసి, పనులను తక్షణమే ప్రారంభించాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివసాయి కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి, వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని సీసీ రోడ్ల నిర్మాణ పనులకు అవసరమైన పరిపాలనా అనుమతులు మంజూరు చేసి, బడ్జెట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు.

# ఘనంగా బాబు జగజీవన్ రామ్ వర్ధంతి



**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్** ఆల్వాల్ నేడు160వ,జ్ఞానమాల కు ముఖ్య అతిథిలుగా వి చ్చేసినటు వంటి సీపీఐ ప్రజా నాట్య మండలి మేడ్చల్ జిల్లా కార్యదర్శి వెంకటచారి గారు,రిటైడ్ బిఎస్ఎన్ ఎల్ ఎస్ శివ శంఖర్ గారు, ఏపీటీఫ్ టీచర్ అసోసియేషన్ రిటైర్డ్ హెడ్ మాస్టారు సంప త్ కుమార్ గారికి పీఆర్టియూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, రిటైడ్ హెడ్ మాస్టరు బాలమల్లేష్ గార్లు ముఖ్య అధితులుగా హాజరై డా''అంబేద్కర్,మహాత్మా జ్యోతిబా పూలే,డపాటల ప్రవక్త గద్దర్ గార్కి జ్ఞాన మాలలు వేసి వారి గురించి మంచి సందే శాలు ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో అంబేద్కర్ యువ జన సంఘం తరపునఅధ్య క్షులుజీ.రాజయ్యగారుఅణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ పక్షాన టీ. ఎమ్.కృష్ణా, పీబి ఓంకార్, శాలువాలతో గౌరవ సన్మానం చేసారు.ఈ కార్యక్రమానికి రిటైడ్ ఎస్టివో సి.యల్.యాదగిరి గారు అధ్యక్షతన జరిగిశీది ఈకార్య క్రమశీలో సి.యల్. కృష్ణా, మహేందర్, కైసార్ టీ.గణేష్, కే.శ్రీనివాస్, కే. చందర్,రవి,రమేష్ ముది రాజ్, సాయి, చిత్తయ్య, నర్సిమ్మ, మొదలగువారు పాల్గొన్నారు. సి.యల్.యాదగిరిఅధ్యక్షులు,గద్దర్ అభిమా నుల సంఘం,

# బెస్ట్ అవైలబుల్ విద్యార్థులకు ప్రవేశం కల్పించాలి

- ప్రజావాణిలో తల్లిదండ్రుల ఆందోళన.
- కలెక్టర్ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి..



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** బెస్ట్ అవైలబుల్ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు వెంటనే పాఠశాలలు, హాస్టళ్లలో ప్రవేశం కల్పించాలని కోరుతూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సోమవారం ప్రజావాణిలో ఆందోళన చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్ నగేష్‌కు వినతిపత్రం అందజేశారు.డ్రా విధానంలో జిల్లాలో సుమారు 100 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. అయితే తూప్రాన్ గీత హైస్కూల్, మెదక్ గీత హైస్కూల్, సిద్ధార్థ మోడల్ హైస్కూల్ యాజమాన్యాలు ఇప్పటికీ ప్రవేశాలు కల్పించడం లేదని ఆరోపించారు.పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా తమ పిల్లలు తరగతులకు హాజరు కాలేక చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తోటి విద్యార్థులు పాఠశాలలకు వెళ్తుంటే తమ పిల్లలు ఇంటి వద్దే ఉండాల్సి వస్తోందన్నారు.జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని బెస్ట్ అవైలబుల్ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు పాఠశాలలు, హాస్టళ్లలో ప్రవేశం కల్పించి న్యాయం చేయాలని కోరారు.

# మదనపల్లి నిఖిల్ చంద్రకు ఘన సన్మానం



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంరాజస్థాన్ రాయల్స్ ఐపీల్ క్రికెట్ జట్టుకు గత మూడు సంవత్సరాలుగా క్రికెట్ డేటా అనలిస్టు మరియు సైంటిస్ట్ గా సేవలందిస్తున్న మదనపల్లి నిఖిల్ చంద్ర సదాశివపేటకు విచ్చేసిన సందర్భంగా సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం సలహాదారు అన్మిశెట్టి శెట్టి జయప్రకాశ్ నిఖిల్ చంద్ర ను శాలువాతో సత్కరించి అభినందించారు ఈ సందర్భంగా నిఖిల్ చంద్ర మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాత శ్రీలంక మాజీ క్రికెటర్ కుమార సంగాకర రాజస్థాన్ రాయల్స్ కోచ్ తో కలిసి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని తెలుగు రాష్ట్రాలకు, దేశానికి మంచి పేరు తీసుకురావడానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డీఈఓ రమేష్ బాబు డాక్టర్ శివరాజ్ శివకుమార్ చంద్రశేఖర్ ప్రకాష్ శేఖర్ పటేల్ ప్రవీణ్ పటేల్ తదితరులు పాల్గొని నిఖిల్ చంద్రకు శుభాకాంక్షలు తెలియజేశారు..

# పెయింటింగ్ కార్మికునికి రావలసిన వేతనం ఇప్పించిన

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ పరిధిలోని గండి మైసమ్మ ఏరియాలో సతీష్ కుమార్ కార్మికుడు పెయింటింగ్ కాంటాక్ట్ దగ్గర పని చేసేవాడు, కార్మికుడు సతీష్ కుమార్ కి గత నెల మార్చి నెల వేతనం మొత్తం 20,000/- వేల రూపాయలు సతీష్ కుమార్ కు రావాల్సి ఉండగా పెయింటింగ్ కాంటాక్ట్ నిర్లక్ష్యం చేస్తూ అతనికి వేతనం ఇవ్వకుండా మాయమాటలు చెప్పి అతని ఇబ్బంది పెట్టేవాడు, అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు...వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన పెయింటింగ్ కాంటాక్ట్ దగ్గరికి వెళ్లి పెయింటింగ్ కార్మికుడు సతీష్ కుమార్ కు రావాల్సిన వేతనం మొత్తం 20,000/- రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ నాకు మా కుటుంబానికి న్యాయం చేసిన కార్మికనాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో, సంతోష్ గౌడ్ సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు...

# దమ్మైగూడలో రాఘవేంద్ర ఉడిపి హోటల్‌ను ప్రారంభించిన డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్





**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ సోమవారం మల్కాజ్గిరి కార్పొరేషన్ కీసర సర్కిల్ దమ్మైగూడ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన రాఘవేంద్ర ఉడిపి హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై రిబ్బన్ కట్ చేసి హోటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, స్థానికంగా కొత్త వ్యాపార సంస్థలు ప్రారంభం కావడం ఉపాధి అవకాశాలు పెరగడానికి దోహదపడుతుందని అన్నారు. వ్యాపారవేత్తలు నాణ్యమైన సేవలను అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. హోటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దమ్మైగూడ డివిజన్ అధ్యక్షులు ముప్పు రామ రావు, జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షులు శాంతి గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, హోటల్ యాజమాన్యం, కార్యకర్తలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛ కలెక్టరేట్.. మనందరి బాధ్యత..

**కార్యాలయాల నుంచే సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అమలు..**
**వివిధ శాఖల అధికారులకు నాలుగు రకాల డస్ట్‌బిన్ల పంపిణీ.**
**స్వచ్ఛ మెదక్ కోసం అధికారులు, ప్రజలు భాగస్వాములు కావాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**




**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ టౌన్ :-** ప్రభుత్వ కార్యాలయాల నుంచే ఘన వ్యర్థాల నిర్వహణ (సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్) నిబంధనలను కచ్చితంగా అమలు చేసి స్వచ్ఛమైన కలెక్టరేట్, స్వచ్ఛమైన మెదక్ లక్ష్యంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులకు నాలుగు రకాల డస్ట్‌బిన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి కార్యాలయంలో తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ చెత్త, ప్రత్యేక జాగ్రత్త చెత్తను విడివిడిగా సేకరించే విధంగా డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయాలని, వాటి నిర్వహణకు ప్రతి కార్యాలయంలో ఒక అధికారిని బాధ్యుడిగా నియమించాలని ఆదేశించారు. అధికారులు ఆదర్శంగా నిలిస్తే ప్రజల్లోనూ పరిశుభ్రతపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు.ప్రజలందరూ ఇంటి వద్దనే ఘన వ్యర్థాలను నాలుగు విభాగాలుగా వేరు చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి అందించాలని సూచించారు. తడి చెత్తకు ఆకుపచ్చ, పొడి చెత్తకు నీలం, శానిటరీ చెత్తకు ఎరుపు, ప్రత్యేక జాగ్రత్త చెత్తకు నలుపు రంగు డస్ట్‌బిన్లను వినియోగించాలని వివరించారు. స్వచ్ఛ మెదక్ నిర్మాణంలో అధికారులు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,డీఆర్వో అంబదాస్ రాజేశ్వర్,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఆర్‌డీఓ పీడీ శ్రీనివాసరావు, డీపీఓ యాదయ్యతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఒకరికి ఒక్క చోటే ఓటు హక్కు

**ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరు నమోదు చట్టవిరుద్ధం.**
**జిల్లా ఎన్నికల అధికారి ప్రతిమా సింగ్.**



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ -2026 కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదుకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రతిమా సింగ్ సూచించారు.ప్రజాప్రాతినిధ్య చట్టం--1950లోని సెక్షన్లు 17, 18, 31 ప్రకారం ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ నియోజకవర్గాల ఓటరు జాబితాల్లో లేదా ఒకే నియోజకవర్గంలో ఒకటి కంటే ఎక్కువ సార్లు పేరు నమోదు చేసుకోవడానికి అర్హుడు కాదని తెలిపారు.అలాగే ఓటరు జాబితా తయారీ, సవరణ, సరిదిద్దడం, పేరు చేర్పు లేదా తొలగింపుకు సంబంధించి ఎవరైనా కావాలని తప్పుడు సమాచారం లేదా అసత్య ప్రకటన సమర్పిస్తే, ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్--31 ప్రకారం ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం సందర్భంగా ప్రతి ఓటరు తమ పేరు ఒకే చోట మాత్రమే నమోదు అయి ఉందో లేదో పరిశీలించుకోవాలని, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదు అయి ఉంటే సంబంధిత ఎన్నికల నమోదు అధికారిని సంప్రదించి వెంటనే సరిచేసుకోవాలని సూచించారు.స్వచ్ఛమైన, ఖచ్చితమైన ఓటరు జాబితాల రూపకల్పనకు రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రతిమా సింగ్ కోరారు.

# టీజీఐఐసీ చైర్‌పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, జాతీయ స్థాయిలో నిర్వహించనున్న ప్రాజెక్ట్ హనుమాన్ గురించి తెలపడం జరిగింది



**నదాశివపేట వాన్తవ తెలంగాణ న్యూన్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట తెలంగాణ నుంచి భారత భవిష్యత్తు వైపు ఒక చారిత్రాత్మక అడుగు ప్రాజెక్ట్ హనుమాన్ భారతదేశపు తొలి మానవ మూలధన హ్యూమన్ కాపిటల్ అభివృద్ధి ఉద్యమానికి తెలంగాణ నుంచి శ్రీకారం.సోమవారం ర రోజు టీజీఐఐసీ చైర్‌పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, జాతీయ స్థాయిలో నిర్వహించనున్న ప్రాజెక్ట్ హనుమాన్ గురించి వివరించే అవకాశం లభించింది. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణలు, యువశక్తి సాధికారత మరియు ప్రపంచ స్థాయి మానవ వనరుల నిర్మాణం లక్ష్యంగా చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ దూరదృష్టి, మార్గదర్శకత్వం మరియు సహకారం అమూల్యం.

మా సంస్థ తెచమ్4ఇండియా ఇన్నోవాషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున, మా ఆలోచనలను ఆదరించి, రాష్ట్రం మరియు దేశ భవిష్యత్తు కోసం విలువైన సూచనలు అందించిన శ్రీమతి టి. నిర్మల జగ్గారెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. తెలంగాణ నాయకత్వంతో భారత యువశక్తికి కొత్త దిశ ప్రాజెక్ట్ హనుమాన్‌తో నైపుణ్యవంతమైననవ్యభారత నిర్మాణంమరియు ఈ సమావేశంలో పాల్గొన్న టీమ్ సభ్యులు సిరిపురం వరుణ్ ఉలికొండ కార్తికేయ తన్నీరు మహేష్,వేముల పల్లి మేఘన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అవినాష్ కుమార్ మరియు తదితరులు ఈ కార్యక్రమం పాల్గొనడం జరిగింది.

# సుప్రభాత్ కాలనీ సమస్యల పరిష్కారానికి ఏనుగు సుదర్శన్ రెడ్డి చొరవ..

**-తాగునీరు,ఆటస్థలాల అభివృద్ధికి కమిషనర్ హామీ.**
**-ప్రతి కాలనీకి తాగునీరు అందించాలని ఏనుగు సుదర్శన్ రెడ్డి విజ్ఞప్తి.**



**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పోచారం డివిజన్, కాచవాని సింగారం గ్రామంలోని సుప్రభాత్ ప్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీవాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యతో పాటు ఆటస్థలాల సుందరీకరణ అంశాలపై మల్కాజ్గిరి జీహెచ్ఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి (ఐఏఎస్) కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి సుప్రభాత్ ప్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులతో కలిసి కమిషనర్‌ను కలిసి కాలనీలో నెలకొన్న తాగునీటి కొరతను వెంటనే పరిష్కరించాలని, అలాగే స్థానిక ఆటస్థలాలను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.వినతిని స్వీకరించిన కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి సంబంధిత అధికారులను వెంటనే పిలిచి, తాగునీటి సమస్య మరియు ఆటస్థలాల అభివృద్ధిపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. నివేదిక అందిన వెంటనే సుప్రభాత్ కాలనీకి తాగునీటి సరఫరా మెరుగుపరిచే పనులను ప్రారంభించడంతో పాటు ఆటస్థలాల సుందరీకరణ పనులను కూడా త్వరలో చేపడతామని కమిషనర్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కాలనీవాసులు తమ సమస్యలపై సానుకూలంగా స్పందించిన కమిషనర్‌కు, అలాగే సమస్య పరిష్కారానికి చొరవ చూపిన బీజేపీ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ది స్నేహ, కే నరేందర్ రెడ్డి, కే శ్రీనివాస్ రెడ్డి, రాకేష్, శశిధర్ రెడ్డి, కే వెంకట్ రెడ్డి.

# మేడ్చల్ డిపిఆర్ఓ వ్యవహార శైలిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు ...

**-అర్హులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలి...**

కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమాచార పౌర సంబంధాల



శాఖ అధికారిని స్వర్ణలత వ్యవహార శైలిపై సోమవారం పలువురు జర్నలిస్టులు కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి ఫిర్యాదు చేశారు. జిల్లాలో మంజూరైన అక్రిడిటేషన్ల సంబంధిత జర్నలిస్టులకు అంద జేయడంలో జరుగుతున్న జాప్యంపై ఫిర్యాదు చేశారు. అదే విధంగా అక్రిడిటేషన్ల ఇచ్చిన వారికి బస్సు పాసులు అప్రూవల్ చేయడం లేదని ఫిర్యాదులు పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో 252 ప్రకారమే అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల మంజూరు చేయడం జరిగిందని, వీటిని జర్నలిస్టులకు ఇవ్వడంలో చిన్న చిన్న కారణాలు చూపిస్తూ డిపిఆర్ఓ అడ్డుకోవడం జరుగుతుందని వివరించారు. అదే విధంగా జిల్లాలో ఉన్న ఆన్ ఎంప్యానల్ పత్రికల కార్యాలయాలకు ప్రైవేట్ వ్యక్తులను పంపించి విచారణ చేయించడంపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి అర్హులందరికీ అక్రిడిటేషన్ల ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ నాయకులు మెరుగు చంద్రమోహన్, బెలిదే అశోక్ గుప్తా, ముత్యం ముఖేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ సర్కిల్ లో ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి అధికారులతో ఎల్ ఆర్ ఎస్ పై సమీక్షా..





**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఘట్కేసర్ సర్కిల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్(ఎల్ ఆర్ ఎస్)పై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ (ఎల్ ఆర్ ఎస్)కు సంబంధించిన దరఖాస్తు లకు సంబంధించి ఎల్ 1,2,3 ప్రక్రియని త్వరితగతిన పూర్తి చేసి దరఖాస్తుదారులకు ఎల్ ఆర్ ఎస్ ప్రొసీడింగ్స్ ని మంజూరు చేయవలసిందిగా ఆదేశించారు. ఎల్ ఎల్ ఆర్ ఎస్(ఎల్ ఆర్ ఎస్) పై రాయితీ 25 శాతం ఈ నెల జూలై 31 తో ముగియనుండడం చేత కార్యాలయ సిబ్బంది దరఖాస్తు దారులకు 25% రాయితీపై సమాచారం ఇవ్వవలసిందిగా ఆదేశించారు . ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యాలయంలోని ఎల్ 1అధికారులు, ఎల్ 2అధికారులు, ఎల్ 3అధికారులతో కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్(సి సి పి) ప్రదీప్ కుమార్ , డిప్యూటీ కమిషనర్ వాణి , అసిస్టెంట్ సిటీ ప్లానర్(ఏ సి పి) రాజీవ్ రెడ్డి , టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్(టి పి ఓ) శ్రీదేవి మరియు ఎల్ 1సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల సుందరీకరణకు ప్రభుత్వం పెద్దపీట...ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు..





**శంకర్ వల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** మున్సిపాలిటీల సుందరీకరణకు ప్రభుత్వం పెద్దపీట వేయడం జరుగుతుందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి డి.శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సోమవారం శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని బీడీఎల్ చౌరస్తా వద్ద మున్సిపల్ సుందరీకరణలో భాగంగా రూ. 75 లక్షలతో నూతనంగా నిర్మించిన అభివృద్ధి పనులను, రూ. 55 లక్షలతో కొనుగోలు చేసిన సక్షన్ జెట్టింగ్ మీషన్ ను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమంతో పాటు మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి మున్సిపాలిటీలో సుందరీకరణ కోసం ప్రత్యేక నిధులను కేటాయించడం జరిగిందని తెలిపారు. రైతులకు అందించాల్సిన రైతుబంధు డబ్బులను కూడా వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందని, ఇప్పటికే ఎంతోమంది పేద ప్రజలు లబ్ధి పొంది తమ తమ ఇళ్లల్లోకి వెళ్లడం జరిగిందని చెప్పారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఎంతో మేలును చేకూరుస్తున్నాయని వివరించారు. గత బిఆర్ఎస్ పాలనలో చేపట్టని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరుగుతుందని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, కమిషనర్ యోగేష్, వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూర్త గోవిందమ్మ, వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ అధ్యక్షులు నాగరాజు అధ్వర్యం లో నాగారం లో శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి...

## ఎస్ ఐ ఆర్ పొడిగింపు పై ఎం ఆర్ ఓ కు ఫిర్యాదు చెసినా బీజేపీ నాయకులు..



**ఘాట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం డివిజన్ భారతీయ జనతా పార్టీ నాగారం డివిజన్ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని నిర్వహించారు. అనంతరం కీసర ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసి ఎస్.ఐ.ఆర్. గడువు పొడిగింపు, పారదర్శక అమలు మరియు అక్రమ విదేశీయులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ప్రతి బీజేపీ కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, దేశ సమగ్రత, సుపరిపాలనకు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. అలాగే ఎస్.ఐ.ఆర్. ప్రక్రియను అధికారులు, బీ.ఎల్.ఓలు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేదా ప్రలోభాలకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. ఈ ప్రక్రియపై అధికారులకు, బీ.ఎల్.ఓలకు పూర్తి అవగాహన ఏర్పడేందుకు దాదాపు 15 రోజుల సమయం పట్టిందని, ఇంకా క్షేత్రస్థాయిలో కొంతమందికి పూర్తి అవగాహన లేదని తెలిపారు. అనేక ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి దరఖాస్తు ఫారాలు పంపిణీ చేయడం సక్రమంగా జరగడం లేదని తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి ఫారాలు అందించి ప్రజలకు పూర్తి సమాచారం ఇవ్వడానికి మరింత సమయం అవసరమని, అందువల్ల ఎస్.ఐ.ఆర్. గడువును కనీసం మరో రెండు నెలలు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా నాగారం డివిజన్ పరిధిలో అక్రమంగా నివసిస్తున్న విదేశీయులు ఉన్నట్లయితే వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, దేశ అంతర్గత భద్రత, జాతీయ సమగ్రత దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలకు ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలని పిలుపునిచ్చారు.

"దేశం బాగుంటేనే మనం బాగుంటాం" అనే సిద్ధాంతంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, దేశ సమగ్రతను కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిదేనని పేర్కొన్నారు. అనుమానాస్పదంగా అక్రమంగా నివసిస్తున్న విదేశీయుల గురించి సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నక్క కిషోర్ గౌడ్, మంచాల మహేందర్, నాగారం డివిజన్ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కర్ర వెంకటేశ్వర్, రామారం గిరి గౌడ్, కార్యదర్శి పొడవుల రవి, రవీందర్ రెడ్డి, సూర్య రాజు గౌడ్, మధు గౌడ్, కీసర డివిజన్ అధ్యక్షులు కోల బాలరాజ్ యాదవ్, కొలిచెలిమి కృష్ణ, మెట్టు కృష్ణ యాదవ్, నల్ల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవారికి ఇండ్లు,స్థలాలు దక్కే వరకు పోరాటం ఆగదు సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** పేదవారికి ఇల్లు,స్థలాలు ఉన్న వారికి పట్టాల సాధన కొరకు నేడు ఇందిరపార్క్ లో రాష్ట్రంలోని అన్ని వామపక్షాల ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుండి భారీ సంఖ్యలో సిపిఐ నాయకులు కార్యకర్తలు హాజరవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలకు ముందు స్థలాలు లేని వారికి స్థలాలు ఇస్తామని ఇల్లు లేని వారికి ఇల్లు కట్టిస్తామని హామీలు ఇచ్చి గెలిచాక ఆ హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నాయని అలాంటి మోసాలు ఇకముందు జరగకుండా మోసం చేసే ప్రభుత్వాలను మూడు కట్టడానికి ప్రజలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా కొలుపులాపూర్ నియోజకవర్గంలో కూడా వేలాది మంది ప్రజలు సొంత ఇల్లు లేక నివసిస్తున్నారని అలాంటి వారందరినీ సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసింహారెడ్డి, సిపిఐ నాయకులు కృష్ణ, వెంకటేష్, బక్కరి మల్లేష్, నాగేష్, ఇమామ్, నరసయ్య, ముసలయ్య, యాదగిరి,కొండయ్య యువజన నాయకులు కీర్తి, ప్రవీణ్, మహేష్, వంశీ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెంపుడు జంతువులకు టీకాలు తప్పనిసరి: శంకర్‌పల్లి మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎల్ మానస రెడ్డి..




**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** ఇంటి యజమానులు పెంపుడు జంతువులకు ఎప్పటికప్పుడు టీకాలు తప్పనిసరిగా తీసుకోవాలని శంకర్‌పల్లి మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎల్. మానస రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా పశు వైద్యశాల ఆవరణలో 24 కుక్కలకి, ఆరు పిల్లులకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. టీకాల కోసం రాలేనివారు మంగళవారం పశు వైద్యశాలకు వచ్చి వ్యాక్సిన్ ఉచితంగా తీసుకోవాల్సిందిగా డాక్టర్ కోరారు. తమ పెంపుడు జంతువుల వల్ల ఈ వ్యాధి మనుషులకు సోకుతుందని చెప్పారు. మున్సిపల్ తో, పాటు అన్ని గ్రామాల్లో టీకాలు తీసుకోవాలని తెలియజేశారు.

# అర్చకత్వంలో సంస్కరణలు జరిగాయ పురోహిత వ్యవస్థలోనూ కాలానుగుణ మార్పులు అవసరం

**డా. జితేందర్ రావు తనుగుల సీనియర్ జర్నలిస్ట్**
**ప్రెసిడెంట్, తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టి వై జే ఎఫ్**

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా భారతీయ సనాతన ధర్మంలో అర్చకులు, పురోహితులు ఇద్దరూ సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శకులు. వారి సేవల వల్లే వేలాది సంవత్సరాలుగా మన సంస్కృతి, సంప్రదాయాలు, వేద వైభవం నేటికీ సజీవంగా నిలిచి ఉన్నాయి. అందువల్ల ఈ వ్యవస్థలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత. అదే సమయంలో కాలానుగుణంగా అవసరమైన నిర్మాణాత్మక మార్పులను స్వీకరించడం కూడా సమాజ అభ్యున్నతికి అవసరమే గతంలో దేవాలయ అర్చక వ్యవస్థలో పలు సంస్కరణలు అమలయ్యాయి. శిక్షణ, అర్హతలు, సేవా ప్రమాణాలు, పరిపాలనా పారదర్శకత వంటి అంశాల్లో తీసుకున్న చర్యలు వ్యవస్థను మరింత బలోపేతం చేశాయి. దీంతో భక్తుల్లో విశ్వాసం పెరిగింది; సేవల నాణ్యత కూడా మెరుగుపడింది. అదే విధంగా పురోహిత వ్యవస్థలో కూడా కాలానుగుణంగా కొన్ని సంస్కరణలను పరిశీలించాల్సిన అవసరం ఉంది. పురోహితులు నిర్వహించే వివాహాలు, ఉపనయనాలు, గృహప్రవేశాలు, శాంతి హోమాలు, శ్రాద్ధకర్మలు వంటి కార్యక్రమాలు ప్రతి కుటుంబ జీవితంలో అత్యంత పవిత్రమైన సందర్భాలు. అలాంటి సందర్భాల్లో శాస్త్రపాండిత్యంతో పాటు సేవాభావం, సమయపాలన, పారదర్శకత, వినయం, ప్రజలతో సౌహార్ద్రపూర్వక వ్యవహారం కూడా అంతే ముఖ్యమైనవి.నేటి యువతకు ఆచారాల వెనుక ఉన్న ఆధ్యాత్మిక, శాస్త్రీయ, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని అర్థమయ్యే భాషలో వివరించగల సామర్థ్యం ప్రతి పురోహితునికి ఉంటే ధర్మం పట్ల ఆసక్తి మరింత పెరుగుతుంది. ఆధునిక సమాజంతో అనుసంధానం కావడానికి నిరంతర శిక్షణ, అధ్యయనం, సేవా ప్రమాణాల రూపకల్పన వంటి అంశాలపై కూడా దృష్టి సారించాల్సిన సమయం ఆసన్నమైంది. సంస్కరణలు అంటే సంప్రదాయాలను మార్చడం కాదు. వాటి మూలసారాన్ని కాపాడు కుంటూనే వ్యవస్థను మరింత సమర్థవంతంగా, విశ్వసనీయంగా తీర్చిదిద్దడమే వాటి ఉద్దేశం. అందుకే అర్చకత్వంలో జరిగిన సానుకూల మార్పుల మాదిరిగానే, పురోహిత వ్యవస్థలోనూ అందరి అభిప్రాయాలను గౌరవిస్తూ, శాస్త్రవేత్తలు, పీఠాధిపతులు, ఆగమ పండితులు, పురోహిత సంఘాలు, భక్తులు కలిసి చర్చించి కాలానుగుణ సంస్కరణల దిశగా అడుగులు వేయడం సమాజ శ్రేయస్సుకు దోహద పడుతుంది. ధర్మం శాశ్వతమైనది.



అయితే ధర్మాన్ని ప్రజలకు చేరవేసే విధానాలు కాలానికి అనుగుణంగా మరింత సమర్థవంతంగా మారాలి. అప్పుడు మాత్రమే సనాతన సంప్రదాయాల గొప్పతనం భావితరాలకు మరింత బలంగా చేరుతుంది. సంస్కరణలు వ్యక్తులపై విమర్శ కాదు; వ్యవస్థను మరింత గౌరవప్రదంగా ప్రజలకు చేరువగా విశ్వసనీయంగా తీర్చిదిద్దే నిర్మాణాత్మక ప్రక్రియగా వాటిని చూడాల్సిన అవసరం ఉంది. అన్నారు.

# ప్రజా పాలనలో అభివృద్ధి చూసి.. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలే సీఎం బొమ్మ పెట్టుకుంటున్నారు..!

**–సంక్షేమ పథకాలు చూసే అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు..**
**–ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి**



**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ** qÖdt మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం సీఎం రేవంత్‌రెడ్డి సారధ్యంలో నడిచే ప్రజా పాలనలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. నేడు రాష్ట్రంలో అభివృద్ధి అంటేనే రేవంత్‌రెడ్డి.. రేవంత్‌రెడ్డి అంటేనే అభివృద్ధిగా మారిందన్నారు.కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో జరిగే అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలే సీఎం రేవంత్‌రెడ్డి బొమ్మను పెట్టుకుంటున్నారని ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందక రాష్ట్ర ప్రజలే కాకుండా ఆ పార్టీ ఎమ్మెల్యేలే ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. బీరప్పగడ్డ డివిజన్ అధ్యక్షుడు ఆకిటి ఆగంరెడ్డి ఆధ్వర్యంలో ఇదే డివిజన్‌కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయురాలు కొల్లూరి ఉషారాణి, గవ్వల సంతోష్‌కుమార్, తదితులు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అందరికీ పరమేశ్వర్‌రెడ్డి పార్టీ కండువాను కప్పి సాదనంగా పార్టీలోకి ఆహ్వానించారు. మన ఉప్పల్ నియోజకవర్గంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉప్పల్, కాప్రా చెరువుల అభివృద్ధికి కోట్ల నిధులు మంజూరయినట్టుగా తప్పుడు ప్రచారం చేశారని చెప్పారు. కానీ, ఏ ఒక చెరువులో తట్టెడు మట్టి తీయకుండానే మంజూరైన నిధులను మేసిన ఘనత బీఆర్ఎస్ పాలకే దక్కుతుందన్నారు. కానీ, సీఎం రేవంత్‌రెడ్డిగారి పాలనలో ఇదే నియోజకవర్గంలోని చెరువుల అభివృద్ధి, సుందరీకరణకు సుమారు రూ.150 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయించినట్టుగా చెప్పారు. ఇప్పుడు ఏ చెరువులో చూసినా అభివృద్ధి, సుందరీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనల మధ్య ఉన్న తేడా ఇదేననే విషయాన్ని గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి ఉషారాణి , గవ్వల సంతోష్ ,మరియు చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ వారి మద్దతుదారులు రేణుక,సంధ్య, శ్రీలత, భార్గవి, భవాని, కుమారి, మౌనిక, గురురాజ్, చందు, శ్యామ్, దుర్గ ప్రసాద్, విట్టల్, నర్సింగ్, విమల్, ముఖేష్ యాదవ్, అభిలాష్ యాదవ్, శివ, సందీప్ యాదవ్, అఖిల్ యాదవ్, బన్నీ, పాండు, చరణ్ , అజయ్, భాను, ధీరజ్,అఖిల్, ప్రకాష్,శివ రామ్,మరియు ఇతరులు పెద్ద ఎత్తున ఈరోజు కాంగ్రెస్ పార్టీలోకి చేరటం జరిగినది ఈ కార్యక్రమానికి బీరప్ప గడ్డ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,బజారు జగన్నాథ్ గౌడ్ డివిజన్ అధ్యక్షులు ఆకిటి ఆగం రెడ్డి, చిలకనగర్ డివిజన్ అధ్యక్షుడు నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్, హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు, కంది శ్రవణ్ రెడ్డి, ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, ఏ బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమరేశ్వరి, ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ , మంచాల రఘు ,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పస్తం శ్రీరాములు, సందీప్ , బొట్టు రాజేష్ ,అమర్ , ఇస్రాద్ , తూర్పాటి జంగయ్య,నారోజు రాధాకృష్ణ, ,అమర్ ,ఎడ్ల అంజయ్య, పస్తం శ్రవణ్ , జహంగీర్,శోభా రెడ్డి జ్యోతి ,రంగమ్మ , సత్యం సోను గౌడ్ ద బి ఎం కిరణ్, దుర్గా,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఆవిర్భావ దినోత్సవ సభ లో కే టీ అర్..

**పాల్గొన్నా , ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి..**







**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్‌లోని వీఎన్ఆర్ గార్డెన్‌లో హాల్ -1 లో సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హమాలీ కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సంక్షేమం కోసం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా హమాలీ కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న హమాలీ కార్మికుల సేవలు అమూల్యమైనవని అన్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా కష్టపడి ప్రజలకు అవసరమైన సరుకుల సరఫరాలో హమాలీ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. హమాలీ కార్మికుల సంక్షేమం, భద్రత, జీవనోపాధి మెరుగుదలకు తమ పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, వారి అభ్యున్నతికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షుడు హమాలీ శ్రీనివాస్ , భువనగిరి పార్లమెంట్ బి అర్ ఎస్ పార్టీ ఇంఛార్జి క్యమ మల్లేశం మల్కాజ్ గిరి బి అర్ ఎస్ పార్టీ పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి , బి ఆర్ టి యు నాయకులు రాము బాబు యాదవ్,హమాలీ సంఘం నాయకులు, కార్మికులు, మాజీ కార్పొరేటర్ లు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

